# అబద్ధం

రచన:
శ్రీ బి. వి. డి. ప్రసాదరావు.

"చూడు, నేను దేన్నయినా తట్టుకోగలను. కానీ, అబద్ధాన్ని మాత్రం తట్టుకోలేను...అఁ."

మరేం మాట్లాడలేదు భాను. మౌనంగా వుండిపోయాడు — ఎటో చూస్తూ.

నాచే 'భాను' అని పిలువబడే భానువందన్, నా క్లాస్‌మేట్ + నా ప్రియుడు...

నిజానికి భాను 'ప్రేమ'ను అనుమానించలేను! కానీ, తప్పక అలా చేయవలసిన పరిస్థితి తలెత్తింది!!

"నిజం ఒప్పుకో." వత్తిడి చేస్తూ అడిగాను.

భాను నా చూపుల్లోకి చూస్తూ, మళ్ళీ అన్నాడు: "నన్ను నమ్మవా!"

"నే న్నమ్మను ... నమ్మను ... నమ్మను. నమ్మేందుకు సాక్ష్యం ఏదీ? ... నమ్మనందుకు సాక్ష్యం ఇదిగో ... ఈ వుత్తరం...." చేతిలో కాగితాన్ని పైకి ఎత్తి, చూపుతూ అన్నాను.

"ప్లీజ్, లలనా! నన్ను నమ్ము. అది నేను వ్రాసింది కాదు. ప్రామిస్." భాను కళ్ళల్లో సన్నని నీటిపొరలు చోటుచేసుకుంటున్నాయి, అప్పుడే.

"మరి, ఇది నీ చేతి వ్రాత కాదా?" సడన్‌గా అడిగాను.

"లా, వుంది..."

"లా, ఏమిటి? ముమ్మాటికీ ఇది నీ చేతి వ్రాతే! ... నీ చేతివ్రాత నాకు తెలియదా, ఏం?! నీ నుంచి ఎన్ని 'ప్రేమలేఖలు' అందుకోలేదు నేను..." కొంచెం తీక్షణంగానే మాట్లాడాను!

భాను క్షణ మాగి, "లలనా! అది నాచేతి వ్రాతను పోలి వున్న 'జెరాక్స్ కాపీ'..."

"అంటే, 'ఒరిజినల్' లేకుంటా 'ఇది'' సృష్టింపబడిందంటావా?! అది సాధ్యమా?' అడ్డు తగిలి, వెంటనే అన్నాను.

మరి మాట్లాడలేదు భాను — కొంతసేపు! ఆ పిమ్మట, అడిగాడు: కనీసం ఆ అమ్మాయి పేరు చెప్పు?..."

నేను వెంటనే మాట్లాడలేకపోయాను...

ఆ సమయంలోనే, భాను అన్నాడు: "లేదా, నన్ను తోడ్చుకుపద, ఆమె వద్దకు..."

"ఎందుకు?!...హుఁ, ఏ ఆడపిల్ల కూడా, పరాయిమగాడు, తనను ప్రేమిస్తున్నాడని, తనకు ప్రేమలేఖలు వ్రాస్తున్నాడని, కల్పించి చెప్పగలదా?!...చెప్పు." చకచకా మాట్లాడేను.

నా వంక చూస్తూ వుండిపోయాడు భాను— మౌనంగా.

"భానూ! నన్నెందుకు ఇంకా నమ్మించడానికి - లేదా మోసం చేయడానికి ప్రయత్నిస్తావ్? నిజం నీవు ఒప్పుకోకపోయినా, నీ మాయమాటలు ఇంకా నమ్మి, 'నేను మోసపోతాను' అనుకోకు...హుఁ. ఎంత వంచనా? నన్ను ప్రేమిస్తున్నానని నమ్మించావ్! ... నాలాగే 'ఈ అమ్మాయి' దగ్గర కూడా...ఇది నా ఫ్రెండ్ కనుక, మాటల సమయంలో, యాదృచ్ఛికంగా, నీ ప్రస్తావన వచ్చింది. అప్పుడే 'లేఖల' భాగోతం బయటపడింది... నీ గుట్టును రట్టు చేద్దామని, కొన్ని లేఖలు ఇమ్మనమని, దాన్ని అడిగాను...కానీ, అది నీ

ప్రవర్తనకు బెంబేలు పడిపోయి, నీ వుత్తరాలను చించి పారేసింది. అయినా, ఆ ముక్కల్లో నుంచి అతి కష్టంతో, ఒక వుత్తరాన్ని పూర్తిగా రూపొందించగలిగాను...ఆ ముక్కలను, జాగ్రత్తగా, ఓ కాగితంమీద అతికించాను. చక్కగా చదివే వీలు వుంటుందని దాన్ని 'జెరాక్స్' తీయించాను.''

''ఒక్క మాట...ఆ అతికించిన వుత్తరం వుందా?'' చటుక్కున అడిగాడు భాను— ఎందుకో?!

''ఆఁ. అనుమానమా? ఇందాకే అడిగాను 'ఒరిజినల్' లేకుండా...''

నాకు అడ్డు తగిలి, భాను అన్నాడు: ''లలనా!...లలనా!...లలనా! నా కంతా ఏదో మిస్టరీగా వుంది. నన్ను అర్థం చేసుకో. నేను... నేను, నిన్ను తప్ప, మరొకరిని ప్రేమించడం లేదు...''

''మరొకరిని, కాకపోవచ్చు. మరో 'ఇద్దరి'నో, లేదంటే, మరో 'ఎంతమంది'నో...''

భాను కళ్ళల్లో నుంచి కారుతూన్న కన్నీరును చూడగానే, నా నోట మరి మాటలు రాలేదు...

''నేను...నేను నిర్దోషిని...''

నేను చటుక్కున నించున్నాను, ''నో, నీవు దోషివే......వంచనకు మరి నేను లోను కాలేను. వస్తా...'' అంటూ వడివడిగా నడుచుకుంటూ నేను వెళ్ళిపోయాను, అక్కడనుంచి— మరోమాట భాను నోటనుంచి వినే సహనం నాలో లేకపోవడంతో.

వెళ్తూ, వెళ్తూ వెనుతిరిగి చూడాలనిపించినా, నేను చూడలేకపోయాను ... గుండెల్లో నుంచి తన్నుకువస్తూన్న దుఃఖం, నీళ్ళరూపంలో, కళ్ళల్లోనుంచి దిగజారిపోతోంటే, యాంత్రికంగా చీరకొంగును అందుకొని, ఆ నీళ్ళను వొత్తేస్తోంది, నా కుడిచెయ్యి.


THE
INTELLIGENT
CHOICE........

LEMON
SUPERFINE




FROM THE FIRST
INTRODUCERS OF
ICI
IN CONTRAS
AND
COLORS

Mfrs
Tel: "TITONI" Phone: 23467
Titoni Knitting Co.
No. 19, Industrial Estate,
HARVEY ROAD
TIRUPUR - 638 602

—నేరుగా వెళ్ళి, మా ఇంటిగుమ్మం వద్దే మలుపు తిరిగి, నా గదిలోకి నడిచాను. గది తలుపును బోల్ట్‌తో బిగించేసి, మంచంమీద బోర్లాపడి, వెక్కి వెక్కి ఏడ్చాను—ఎంతో సేపు!

చివరకు, ఏడ్చే వోపిక లేక, ముందుకు తిరిగి, మంచంమీద నిటారుగా పడుకొని, గదిపై కప్పు కేసి చూస్తూ వుండిపోయాను—కొంత సేపు!


అప్పుడే, చటుక్కున భాను గుర్తుకు వచ్చాడు...'ఆ పార్కులోనే వుండిపోయాడా, ఏడుస్తూ?'—లేక 'వెళ్లి పోయాడా, ఇంటికి?'... ఏమో!...ఏం జరిగిందో?...

'భగవంతుడా!' 'మా పాత్రలను' ఎందుకు సృష్టించావ్, ఈ 'జగన్నాటకం'లో? పోనీ, 'ట్రాజెడీ'కే 'మమ్మల్ని' గురి చేయాలా? ఇది నీకు న్యాయమా?'—

న్యాయం!...మరి, నా 'నిర్ణయం' న్యాయ సమ్మతమైనదేనా?...నా దృష్టిలో 'అది' కచ్చితంగా అంతేమరి!...మరి, భాను నాకు రాసిన 'ప్రేమలేఖ'ల్లోనుంచి, కొన్ని భాగాలను చించి, వాటిని ఒక ఉత్తరంగా తయారుచేసి, దాని తాలూకు ఈ 'జెరాక్స్ కాపీ' సంగతి? ...ఇది నా 'నిర్ణయం'లో ఒక భాగమే కదా!—ఇంకా, వేరే 'తర్కం' మరి ఎందుకు?!... నిజమే!—

నిజం!...అవును, 'నేను, భానును మోసం చెయ్య లేద'న్నది కూడా నిజమే!...నాలో "బ్లడ్ క్యాన్సర్" ప్రవేశించి, 'చాలా కాలం అయ్యింద'న్నది, 'అది నన్ను త్వరగా లాక్కు పోతోందని, డాక్టర్లు చెప్పింది' కూడా నిజమే! 'ఇది తెల్సినా, భాను నాకోసం, కచ్చితంగా, ఎంతైనా త్యాగం చెయ్యడానికి సిద్ధపడతాడ' న్నది కూడా నిజమే!...కానీ, 'ఆ త్యాగాన్ని, నేను తట్టుకోగలను' అన్నదిమాత్రం అబద్ధం... అబద్ధం... "

—నేను దేన్నయినా తట్టుకోగలను, కానీ, అబద్ధాన్ని మాత్రం తట్టుకోలేను ... తట్టుకోలేను.....




బనియన్ల తయారీలలో మాదొక ప్రత్యేకత

అందుకే....

"టిప్‌టాప్ బనియన్లు"

నాణ్యమునకు ప్రసిద్ధి చెందియున్నది.

"టిప్ టాప్"

బనియన్లు కొని ధరించి ఆనందించండి.

తయారించువారు :

**Tip Top Hosiery Mfrs.,**

**35-28, Dharapuram Road,**

**TIRUPUR - 638 604.**